ఓటుతోనే ప్రజాస్వామ్యంలో మార్పు

- కలెక్టర్ విజయేందిరబోయి
- ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం
- అవగాహన ర్యాలీలు, మానవహారాలు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 25: ఓటుతోరానే ప్రజాస్వామ్యంలో మార్పు వస్తుందని కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది 'ఓటు మించి ఏదీ లేదు.. నేను కచ్చితంగా ఓటు వేస్తాను' అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 7.27లక్షల మంది ఓటర్లుగా నమోదయ్యారని తెలిపారు. 18-19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ఓటర్లు 15వేల మంది ఉండగా.. వారిలో ఓటరు ముసాయిదా జాబితా-2024లో కొత్తగా 3వేల మంది నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. ఓటుహక్కు ప్రాముఖ్యతపై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. అంతకు ముందు ఓటు హక్కు ప్రాధాన్యతపై జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, ఆర్డీవో నవీన్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారి, జిల్లా అధికారులు టైటస్‌పాల్, కలెక్టరేట్ ఏవో శంకర్, సీఎంవో బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులతో పాలమూరు కలెక్టర్ విజయేందిరబోయి

90 ఏండ్లు పైబడిన ఓటర్లను సన్మానిస్తున్న పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

ఓటరుగా నమోదు చేసుకోవాలి

నారాయణపేట టౌన్, జనవరి 25: 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్ నుంచి అధికారులు, విద్యార్థులతో నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సత్యనారాయణ చౌరస్తా వద్దకు చేరుకోగా అక్కడ మానవహారం నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది జిల్లాలో స్పెషల్ సమ్మరి రివిజన్ నిర్వహించి చనిపోయిన ఓటర్ల పేర్లు తొలగించి, కొత్త ఓటర్ల పేర్లు నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ముందే జాబితాలో మార్పులు, చేర్పులు చేయడంతో పొరపాట్లు జరిగే అవకాశం ఉందని, ఎన్నికలు లేని సమయంలో కూడా ప్రతిఏడాది ఓటరు జాబితాను అప్‌డేట్ చేయడం జరుగుతుందన్నారు. స్వీప్ కార్యకలాపాల్లో భాగంగా పాఠశాల, కళాశాల స్థాయిలో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అవుతుందన్నారు. అనంతరం ఓటరు దినోత్సవం సందర్భంగా ఇటీవల విద్యాసంస్థల్లో నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీల్లో విజేతలకు జ్ఞాపికతోపాటు ప్రశంశా పత్రాలు అందజేశారు. గత ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ఎన్నికల కమిషన్‌కు సంబంధించి ప్రశంసాపత్రాలు అందజేశారు. 90 ఏండ్లు పైబడిన సీనియర్ ఓటర్లను పూలమాల, శాలువాతో సన్మానించారు. కొత్త ఓటరుగా నమోదు చేసుకున్న యువతీ, యువకులకు ఓటరు గుర్తింపు కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రాంచందర్, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డిప్యూటీ సీఈవో జ్యోతి, డీఎస్పీ లింగయ్య, సీఐ శివశంకర్, మున్సిపల్ కమిషనర్ సునీత పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, జనవరి 25: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల నుంచి చౌరస్తా వరకు ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ అనిల్‌కుమార్ రాజకీయ నాయకులు, విద్యార్థులతో ఓటు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సీనియర్ ఓటర్లు, కొత్తగా ఓటు వచ్చిన యువకుడిని సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, ఎంపీడీవో కొడన్న, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుదర్‌రెడ్డి, ఎస్సై రాము, అఖిలపక్ష నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ మండలంలో..

హన్వాడ, జనవరి 25: 18ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని తాసీల్దార్ కిష్టానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో యశోదరమ్మ, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ కృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వజ్రాయుధం

దేవరకద్ర, జనవరి 25: సమాజంలోని ప్రతిఒక్కరికీ ఓటు హక్కు వజ్రాంలాంటిదని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, డీటీలు, దీపిక, ఖలీద్, ఆర్ఐ శరత్‌నాయక్, సృజన్, రైవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ మండలంలో..

మిడ్జిల్, జనవరి 25: మండల కేంద్రంలో విద్యార్థులు ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రాజు, ఎంపీడీవో గీతాంజలి, హెచ్ఎం సరస్వతి, ప్రిన్సిపాల్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, జనవరి 25: ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని తాసీల్దార్ రెహమాన్ కోరారు. శనివారం ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలుర కళాశాల నుంచి చౌరస్తా వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకరాచారి, ఆర్ఐ వెంకటేశ్, ఎంపీవో శ్రీదేవి ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల మండలంలో..

మూసాపేట, జనవరి 25: ఓటు శక్తివంతమైన ఆయుధమని అడ్డాకుల తాసీల్దార్ మధన్‌మోహన్‌గౌడ్, ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. అడ్డాకుల ప్రభుత్వ కళాశాల నుంచి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరస్వతీ, గ్రామపెద్దలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, జనవరి 25: మండలంలోని ముడుమాల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్స్ పాల్గొని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామప్రజలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ మండలంలో..

మక్తల్, జనవరి 25: మండల కేంద్రంలోని పాఠశాల విదార్థులతో శనివారం ఓటరు దినోత్సవర్యాలీ నిర్వహించారు. తాసీల్దార్ సతీశ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ యోగేశ్వర్లు పాల్గొని జాతీయ రహదారిపై మానవహారం చేపట్టి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం

మూసాపేట, జనవరి 25: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకమని తాసీల్దార్ రాజు అన్నారు. శనివారం ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతాజీ యువజన సంఘం సభ్యులతో మండల కేంద్రంలోని వీధులగుండా అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఓటును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని అధికారులు, యువజన సంఘం సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మహ్మదాబాద్ మండలంలో..

మహ్మదాబాద్, జనవరి 25: ప్రజాసామ్యంలో ఓటు విలువైనదని తాసీల్దార్ తిరుపతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఈవో, హెచ్ఎం రాజునాయక్, ఇన్‌చార్జి హెచ్ఎం పాండురంగారెడ్డి, ఉపాధ్యాయ బృందం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట మండలంలో..

నవాబ్‌పేట, జనవరి 25: ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని, ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకోవాలని తాసీల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. తాసీల్దార్ కార్యాలయం నుంచి పురవీధులగుండా విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో విద్యార్థులతో పెద్ద ఎత్తున మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాంనాయక్, ఎంఈవో నాగ్యానాయక్, డీటీ గాయత్రి, ఆర్ఐలు కిరణ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, జనవరి 25: మండల కేంద్రంలో శనివారం విద్యార్థులు ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. నిర్వహించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ సింధుజా మట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసులు, ఎంఈవో గాయత్రి, హెచ్ఎం నర్సింహాచారి, రామకృష్ణ, రాఘవేంద్రనాయుడు పాల్గొన్నారు.

మాగనూరు మండలంలో..

మాగనూరు, జనవరి 25 : మండల కేంద్రంలో ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, తాసీల్దార్ సురేశ్ ఓటరు దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థులతో ర్యాలీ, మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో ఏఎస్సై మనాన్, ఆర్ఐ శ్రీశైలం పాల్గొన్నారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, జనవరి 25 : ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ రవి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం మండలకేంద్రంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయ గౌడ్, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, నాయకులు యజ్ఞేశ్వర్ రెడ్డి, లింగం, రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

మాగనూరులో ప్రతిజ్ఞ చేయిస్తున్న ట్రైనీ కలెక్టర్ గరిమనరుల

'ఉద్యోగులకు ఇందిరమ్మ ఇండ్లు విడ్డూరం'

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దూర్ (కొత్తపల్లి), జనవరి 25: అర్హులకు కాకుండా అనర్హులకు మరీ ప్రభుత్వ ఉద్యోగులకు ఇందిరమ్మ ఇండ్లను అమలు చేయడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గోపాల్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు కాంగ్రెస్ నాయకులు ఏం బెబితే అదే చేస్తున్నారని.. కనీసం మానవత్వంతో పనిచేయాలని.. అధికారులు ప్రభుత్వ ఉద్యోగులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమేందని ప్రశ్నించారు. ప్రజలు ప్రతీగమనిస్తున్నారన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోస పూరిత పార్టీ అన్నారు. కచ్చితంగా స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి బెబుతారన్నారు. ప్రభుత్వం శాశ్వతం కాదని.. అధికారులు ఆలోచన చేసి అర్హులను గుర్తించి పథకాలను ఇవ్వాలని కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Badepally గ్రామానికి చెందిన K. Balamani W/o K. Raghavender, aged 37 years, Occ: House hold R/o H.No.11-32/1, Nallakunta, Badepally Village, Jadcherla Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇడ్లీ ఆస్రిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇడ్లీ ఆస్రి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇడ్లీ ఆస్రిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్రిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house plot No.22 an extent of 146.66 Sq.yards in Sy.no.330/EE, 330/Vu1, 330/Voo, 330/Vu/AA, 330/AA/AA, 330/Ru/AA DTLP No. 16/2022/HRO/H1, Smart City situated within the limits of Chouderpally Village, Devarkadra Mandal, Mahabubnagar Dist.
Bounded by: East: 33 Ft. Road, **West:** Plot No.25, **North:** Plo No.23, **South:** Plot No.21.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Ayyavaripally Village కి చెందిన (1) Esamola Kanthaiah Goud S/o E. Kistanna, aged 57 years, Occ: Agriculture R/o H.No.2-74, Ayyavaripally Village, Koilkonda Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower, Property holder** (2) Edgi Anjaneyulu S/o Narsimulu, aged 50 years, Occ: Agriculture R/o H.No.1, Ajilapur Village, Devarakadra Mandal, Mahabubnagar Dist, **Co-Applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-2 గారికి ఇడ్లీ ఆస్రిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇడ్లీ ఆస్రి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇడ్లీ ఆస్రిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్రిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & Parcel of residential house plot No.107 an extent of 256.66 Sq.yards in Sy.No.567 & 568/A, Ward No.13, situated within the limits ofDevarkadra Village & Mandal, Mahabubnagar Dist.,
Bounded by: East: Land of others, **West:** 20 ft. road, **North:** plot No.108, **South:** plot No.105.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Pusalpad Village కి చెందిన B. Chinna Hanmanthu S/o Hanmanna, aged 50 years, Occ: Business, R/o H.no.1-75, Pusalpad Village, Marikal Mandal, Narayanpet Dist., **Applicant / Borrower** (2) Smt. B. Chittemma W/o B. Chinna Hanmanthu, aged 40 years, Occ: House hold R/o H.No.1-75, Pusalpad Village, Marikal Mandal, Narayanpet Dist, **Co-Applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-2 గారికి ఇడ్లీ ఆస్రిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇడ్లీ ఆస్రి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇడ్లీ ఆస్రిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్రిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel or residential house plot, part of plot No.15 an extent 0f 203.33 Sq.yards in Sy.No.230/A, situated within the limits of Marikal Village & Mandal, Narayanpet Dist.,
Bounded by: East: Plot No.14, **West:** Plot No.17, **North:** 20 ft. Road, **South:** Part of plot No.15.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Thatiparthy గ్రామానికి చెందిన Mitta Narender S/o Late Mitta Poshaiah, aged 37 years, Occ: Business, R/o H.No.1-32, Thatiparthy Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇడ్లీ ఆస్రిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇడ్లీ ఆస్రి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇడ్లీ ఆస్రిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్రిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house open place related to H.No.2-26 part, an extent of 119.44 Sq.yards situated within the limits of Jadcherla Village & Mandal, Mahabubnagar Dist.
Bounded by: East: House of Nachu Anjaneyulu, **West:** Road, **North:** Houses of Depally Narsaiah and Prashanth, **South:** H.No.2-26 remaining part of Mitte Laxmi Narsimha.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Munimoksham Village కి చెందిన M. Shiva Kumar S/o Myadari Mallaiah, aged 21 years, Occ: Business R/o H.No. 2-46/1, Munimoksham Village, Hanwada Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower,** Smt. Madham Laxmamma w/o Myadari Mallaiah, aged 39 years, Occ: Agriculture R/o H.No.2-46/1, Munimoksham Village Hanwada Mandal, Mahabubnagar Dist, **Co-Applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-2 గారికి ఇడ్లీ ఆస్రిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇడ్లీ ఆస్రి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇడ్లీ ఆస్రిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్రిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.3-14 an extent of 207.64 Sq.yards RCC roof plinth area 687.70 Sq.fts., situated within the limits of Munimoksham Village, Hanwada Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** House of M.Gopal, **West:** House of Chandraiah, **North:** 15ft. road, **South:** House of M. Krishnaiah.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు B.Karthik @ Buddepolla Karthik S/o B. Shiva Kumar, age 31 years, Occ: Business, R/o H.No.7-02, Marikal Village & Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower/ Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ ఆస్రిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇడ్లీ ఆస్రిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY
(1) The residential open plot No.110 admeasuring 150 sq.Yrds., out of Sy.No.43/A, 52/A, 52/e, situated at Marikal Village Shivara of Marikal Mandal, Narayanpet Dist., Which is bounded as under: **East:** 15Ft wide road, **West:** Plot No.115, **North:** Plot No.109, **South:** Plot No.111.
(2) The completely dilapidated house converted into open plot bearing H.No.11-52, admeasuring 60.47 Sq.Yrds., situated at Marikal Village Shivara of Marikal Mandal, Narayanpet Dist., Which is bounded as under: **East:** Open Place, **West:** Road, **North:** Road, **South:** House of Hari Prasad.

MALLIKARJUN B.A, LL.B. Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Khathri Surya Prakash S/o Khathri Ashok Kumar, age 26 years,Occ: Business, R/o H.No. 1-7-47/5/D, Adarsha Hills, Narayanapet Town & Dist., **Applicant/ Borrower/ Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇడ్లీ ఆస్రిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY
The Residential open Plot No. 5&16 admeasuring 293.32 Sq.yrds in Sy.No.207/Aa situated at Jajapur Village, Narayanapet Town & Dist., which is bounded as under: **East:** 33:Wide Road, **West:** 33: Wide Road, **North:** Plot No. 4&17, **South:** Plot No.6&15.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

జెండా పండుగ ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ

పరేడ్ మైదానంలో సూచనలిస్తున్న డీఎస్పీ లింగయ్య

నారాయణపేట టౌన్, జనవరి 25: పట్టణంలోని పరేడ్ మైదానంలో ఆదివారం నిర్వహించే గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను డీఎస్పీ లింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకలకు వచ్చే ప్రజలు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పోలీసు బలగాల పరేడ్, బందోబస్తు ఏర్పాట్లపై సూచనలు చేశారు. కార్యక్రమంలో సీఐ శివశంకర్, ఆర్ఐ నర్సింహ, ఎస్సై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీలు

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా శనివారం బాంబ్ నిర్వీర్య పోలీస్ బృందం, పోలీసు జాగిలాలతో పట్టణంలో తనిఖీలు చేశారు. పోలీస్ పరేడ్ మైదానం, కలెక్టరేట్, కోర్టు ఆవరణం, బస్టాండ్, జన సామర్థ్యం గల ప్రదేశాల్లో తనిఖీలు చేశారు. జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, సంచులు, వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ సూచించారు.

మన్యంకొండలో వివాహాలు రద్దు

పాలమూరు, జనవరి 25: మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి 2025 బ్రహ్మోత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 7వ తేదీ నుంచి ఫిబ్రవరి 26వరకు, మార్చి 11నుంచి 17వ తేదీ వరకు వివాహాలు రద్దు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త, చైర్మన్ మధుసూదన్‌కుమార్, ఈవో శ్రీనివాసరాజు తెలిపారు.

మద్దతు ధర చట్టం తీసుకురావాలి

నారాయణపేట టౌన్, జనవరి 25: రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని టీయూసీఐ జిల్లా కార్యదర్శి నర్సింహ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని భగత్‌సింగ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం పట్టణంలో ట్రాక్టర్, మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐపీకేఎమ్ఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, మండలాధ్య